# ఆశ్లేష నక్షత్రము

ఆశ్లేష నక్షత్రము 4 పాదములు కర్కాటక రాశి యందు 16 భాగాల 40 లిప్తల నుంచి 30 భాగాల వరకు ఉండును.

మొదటి పాదము 16. 40 నుంచి 20. 20 - డీ

రెండవ పాదము 20. 00 నుంచి 23. 00 డూ

మూడవ పాదము 23. 20 నుంచి 26. 00 - డే

నాలుగవ పాదము 26. 40 నుంచి 30. 00 - డో

1. జనన సమయమున దశాధిపతి : బుధ దశ 17 సంవత్సరములు
2. నక్షత్ర రాష్యాధిపతి : చంద్రుడు
3. నక్షత్ర గానము : రాక్షస గణము
4. నక్షత్ర నాడి: అంత్య నాడి
5. యోని : మార్జాల
6. రజ్జు : పాద
7. నక్షత్రము : సవ్య నక్షత్రము
8. జాతి : స్త్రీ
9. ప్రవృత్తి: సాత్విక
10. స్థితి: శ్లేష్మ
11. జపసంఖ్య: 17, 000
12. నవధాన్యములు : పెసలు
13. నక్షత్రాధిపతి : సర్పములు
14. ముఖము : అదో
15. ఇష్టదేవత : విష్ణు
16. అదృష్ట నక్షత్రము: అశ్విని
17. ప్రతికూల నక్షత్రము: శతభిష
18. వేద నక్షత్రములు: స్వాతి, మూల
19. దరించ వలసిన దైవాంశ రుద్రాక్ష : చర్ముఖి

sakalapoojalu

20. అదృష్ట దిశ: ఉత్తర

21. అదృష్ట వారము: మంగళ వారము

22. అదృష్ట రంగు : తెలుపు

23. ఉంగరపు రాయి : పుష్య రాగము

24. వృక్షము : నాగాకేసరము

25. పక్షి: చిన్న పక్షి

26. అనుకూల నక్షత్రములు : అశ్విని, కృత్తిక, పుశ్యమి, ఉత్తర, మూల, ఉత్తరాషాడ

27. ప్రతికూల నక్షత్రములు: ఆరుద్ర, పునర్వసు, పుబ్బ, స్వాతి, విశాఖ, శతభిష, పూర్వాభాద్ర

## ఆశ్లేష నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు, స్వభావములు

ఈ నక్షత్రము మొదటి మరియు నాలుగవ పదము నందు జన్మించిన ఏ దోషము లేదు, 2, 3 పాదములలో ఏ శిశువు జన్మించినను తల్లి తండ్రులకు దోషము, ఈ నక్షత్రము నందు జన్మించిన వారు స్థూల స్వభావము గలవారు, మాటకారి, అనవసరపు ఖర్చులు విపరీతముగా చేయుదురు, నమ్మిన వారిని మోసము చేయుదురు, దయా దాక్షిన్యములు వుండవు, అమూల్య మయిన కాలమును వృధా చేయుదురు, దైవభక్తి కలిగిన వారు, వ్యాధి గ్రస్తులు మిత్రబృందము ఎక్కువ, బహు విశములను సులభముగా గ్రహింప సమర్ధులు, స్వబుద్ధి ఎక్కువ, దూర దృష్టి కలిగియుందురు, నీటి నియమములకై అనేక కష్టములకు ఓర్చుకొందురు , ప్రతి విషయము నందు ఆత్రుత ఎక్కువై అనవసరముగా ఆ పనిని చేద గొట్టుకుందురు విచక్షణా జ్ఞానముతో విమర్శలు చాయ సమర్ధులు, వీరికి ప్రేమ కలాపములు కలిసి రావు, భాగస్వామ్యము నందు కాని, భాగ స్వామి నుంచి గాని జీవితములో లాభించెదరు. ఈ నక్షత్రజాతకులు వివిధరకాల సౌక్యాలు కోరుకుంటారు. ఏదోఒక లాగ తమ తమ కోరికలను తీర్చుకుంటారు. పట్టుదల పగయును కలిగి ఉంటారు. రాజకీయాల వైపునకు మొగ్గు వీరిలో ఎక్కువగా నుండును. స్త్రీల వలన పెద్దల వలన జీవితములో ఇబ్బమ్దు లకుగురి ఔతారు. అడ్డంకుల నడుమ వీరి చదువులు కొనసాగుతాయి, ఏది ఏమి అయిన సరే వీరు ఆయా అడ్డగింపులని దాటి పై చదువులను చదువుకొనగలుగుతారు. వీరి పట్టుదల వీరిని ఉన్నత స్థితికి తీసికొనిపోతుంది. న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తారు వీరు ఉద్యోగ, వ్యాపార రంగాలలో రాణించగలరు. కష్ట పడి సుఖజీవితాన్ని అలవరచుకున్నా పొరపాటు అయిన ఊహల వలన సమస్యలు ఎదురౌతాయి. సంతానపరమ్గా ఇబ్బందులు ఎదుర్కొంటారు. నమ్మకము లేని వ్యతులతో సహజీవనము సాగిస్తారు

ఉద్యోగములో నిపుణత సాధిస్తా రు వర్గరాజకీయాలను సమర్ధతతో నడపగలరు. యూనియన్లలో ప్రజా జీవితములో మాంచి పెరు వస్తు ంది ఉన్నతాధికారుల వలన, ఉన్నత స్థా యిలో ఉన్న వారి వలన ఇబ్బందులు ఎదురౌతాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో ఓర్పు వహిస్తా రు లక్ష్యసాధన కొరకు ఎంత కాలమైనా ఎదురు చూస్తారు. వయసు గడిచే కొద్దీ సుఖమయ జీవితానికి చేరువ ఔతారు. నమ్మకద్రోహులు స్నేహితులుగా ఉండడము దురదృష్టముగా పరిణమిస్తు ంది స్థి రాస్థు లు దక్కించుకోగలుగుతారు. ఆయుర్వేద మందులు, బియ్యము, పాల వ్యాపారము, పెట్రోలు బంకులు, బట్టల(జవుళీ)వ్యాపారము లాభిస్తా యి అర్హులైన వారికి దానము చెస్తా రు గొడవలు తగువులు తగాదాలకు దారి తీసే సంగతుల జోలికి వీరు పోనేపోరు దూరముగా ఉంటారు. ఒడుఃదుడుకులు ఉండకుండ వీరి బ్రతుకు నిలఃకడఃగా ఉంటుది. స్త్రీలు అయినచో వీరికి జీవితమందు సుఖ దు:కృములు సమానము, నిస్సంకోచముగా మాట్లా డి అమిత గర్వము కలిగిన వారి వుందురు. ఈ నక్షత్ర వదూవరులకు ఈ నక్షత్రము ఏక నక్షత్రమైన మధ్యము, ఆశ్లేష నక్షత్రము మొదటి పాదము నందు జన్మించిన స్త్రీ అత్తగారికి దోషమని చెప్పెదరు.

ముఖ్యముగా ఈ నక్షత్ర దోష నివారణకు అన్నదానము, ఆద్యపేక్షణము, హొమశాంతి , మహన్యాస రుద్రాభిషేకము, నక్షత్ర, నవగ్రహ, జపదానములు, సువర్ణ దానము చేయవలెను.

Sakalapoojalu